తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
సోమవారం
8 డిసెంబర్ 2025
Follow :

## నవాబ్‌పేట మండలంలో రెండు గ్రామపంచాయతీల

# సర్పంచులు ఏకగ్రీవం

- మైతాప్‌ఖాన్‌గూడ, నాగిరెడ్డిపల్లి సర్పంచులుగా తెలుగు దుర్గయ్య, గొల్ల శేఖర్ ఎన్నిక
- 48 వార్డు మెంబర్లు కూడా ఏకగ్రీవం
- మిగతా 228 వార్డులకు ఈ నెల 14న పోలింగ్
- మొత్తం 634 నామినేషన్లు దాఖలు





**నవాబ్‌పేట, డిసెంబర్ 7, (జనం సాక్షి) :** నవాబ్‌పేట మండలంలోని 32 గ్రామపంచాయతీలకు రెండో విడత సర్పంచ్, వార్డు మెంబర్ ఎన్నికల ప్రక్రియలో శనివారం నామినేషన్ల ఉపసంహరణ, అభ్యర్థులకు గుర్తుల కేటాయింపు పూర్తయింది. ఈ క్రమంలో మైతాప్‌ఖాన్‌గూడ, నాగిరెడ్డిపల్లి రెండు గ్రామపంచాయతీల సర్పంచ్ పదవులు ఏకగ్రీవమయ్యాయి. మైతాప్‌ఖాన్‌గూడలో తెలుగు దుర్గయ్య, నాగిరెడ్డిపల్లో గొల్ల శేఖర్ ఏకగ్రీవ సర్పంచులుగా ఎన్నికయ్యారు. మండలంలో మొత్తం 276 వార్డులకు గాను 634 నామినేషన్లు దాఖలయ్యాయి. వీటిలో 48 వార్డు మెంబర్ పదవులు కూడా ఏకగ్రీవమయ్యాయి. మిగిలిన 228 వార్డులకు ఈ నెల 14న పోలింగ్ జరగనుంది. ఏకగ్రీవమైన వార్డు మెంబర్లలో అక్నాపూర్‌లో ఈదులపల్లి శివలీల, ఈదులపల్లి సువర్ణ, కౌకుంట్ల అరుణ, గోవిందోళ్ళ ఐమావతిబీ అర్కతలలో తలారి రాధిక, రేణుక, అంశామ్మబీ అత్తాపూర్‌లో యాదయ్య, సంతోష్ రెడ్డిబీ చించల్‌పేట్‌లో పద్మ, నరేగూడెం కవితబీ చిట్టిగిద్దలో ఆనందం, దయానందం, యేసయ్య, ప్రసాద్, ఆనందం, శ్రీధర్ రావు, అనూష, నర్సిములు, దాతాపూర్‌లో మమ్ములు బాలవంత్ రెడ్డి, బాలిరెడ్డిబీ ఎతరాజ్‌పల్లిలో జగన్ రెడ్డి, శివప్రసాద్‌బీ ఏక్‌మామిడిలో నర్మదా, మంజులబీ గంగ్యడలో సింగం మల్లేశం, దోశడ మల్లేశం, తుడుం సునీతబీ గొల్లగూడలో కవిత, రేణుక, సంతోష్‌బీ గుబ్బడి ఫాత్తెపూర్‌లో శ్రీనివాస్, నర్సిములు, సాయన్నబీ కడిచర్లలో దొరిటి అనురాధ, గొల్ల శ్రీనివాస్‌బీ కేశపల్లిలో నర్మదా సావిత్రి, పావనిబీ కోజ్జవనంపల్లిలో అమృతమ్మ, సుగుణమ్మ, అనితబీ కుమ్మరిగూడలో శ్రీవాస్ రెడ్డి, సుధాకర్‌బీ లింగంపల్లిలో లక్ష్మి, రాజమణి, శోభబీ మాదారంలో ఈశ్వరమ్మ, మల్లమ్మ, సక్కుబై, లావణ్యబీ మాదిరెడ్డిపల్లిలో కిష్టయ్య, రవికుమార్‌బీ మందంన్‌పల్లిలో మల్లేష్, గోపాల్, శ్రీనివాస్‌బీ మీనపల్లి ఖాలాలో పుష్పమ్మ, జ్యోతి, వెంకటమ్మ, వనజబీ ముబారక్‌పూర్‌లో జెయ్య, యాదగిరి ఎన్నికల బరిలో ఉన్నారు. ఈ వివరాలను మండల అభివృద్ధి అధికారి (ఎంపీడీఓ) అనురాధ తెలిపారు.

## గ్రామ అభివృద్ధికి కృషి చేస్తా గెలిపించండి

### నాగిరెడ్డి కూడా గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థి విజయలక్ష్మి చంద్రలింగం గౌడ్



**మొయినాబాద్ డిసెంబర్ 7, (జనంసాక్షి ) :** నాగిరెడ్డి గూడ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా ఫుట్బాల్ (బాల్) గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలకు వెనువంట ఉంటూ కోరుకుంటు న్నానని ఎలుగని విజయలక్ష్మి చంద్రలింగం గౌడ్ అన్నారు ఈ సందర్భంగా ఆదివారం గ్రామంలో ఆమె మాట్లాడుతూ ప్రజలు తమను గెలిపించుకొని సమస్యల పరిష్కారానికి కృషి చేసుకోవాలని కోరారు గతంలో గ్రామంలో అనేక సాంఘిక సంక్షేమ కార్యక్రమాలతో పాటు ప్రజలకు ఎంతో కృషి చేయడం జరిగిందన్నారు అదేవిధంగా గ్రామ అభివృద్ధిలో మండల జిల్లా స్థాయిలో చంద్ర లింగం గౌడ్ జడ్పిటిసిగా ఉన్నప్పుడు ఎన్నో నిధులు తెచ్చి అభివృద్ధి చేయడం జరిగిందని తెలిపారు అదేవిధంగా ప్రజలు ఆదరించి సర్పంచ్గా గెలిపిస్తే నాగిరెడ్డి గూడా గ్రామాన్ని ఆదర్శంగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని కోరారు ప్రజలే నా కు అండగా ఉంటారని అందరితో కలిసి పని చేస్తానని గ్రామాభివృద్ధి నిదర్శనమని తెలిపారు తెలంగాణ రాష్ట్రంలో నాగిరెడ్డి గూడా గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా అభివృద్ధి చేస్తూ కృషి చేసేందుకు అన్ని రంగాలలో అన్ని వర్గాలతో కలిసి పని చేస్తానని పేర్కొన్నారు.

## జేఎన్ఎన్ యుఆర్ఎమ్ బహదూర్ పల్లి ఇందిరమ్మ కాలనీలో బికేఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం




**నిజాంపేట్ డిసెంబర్ 7(జనం సాక్షి) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ బహదూర్‌పల్లి ఇందిరమ్మ కాలనీ లో ఆదివారం బి కే ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 11వ ఉచిత వైద్య శిబిరం నిర్వహించబడింది. సీఎంఆర్ హాస్పిటల్ వైద్య బృందంతో కలిసి జరిగిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బొంగునూరి కిషోర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని శిబిరాన్ని ప్రారంభించారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు అందించడమే లక్ష్యమని ఆయన తెలిపారు. ముందస్తు ఆరోగ్య పరీక్షల ప్రాముఖ్యతను వివరించిన ఆయన, ప్రజలు ఇలాంటి శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం మెడికవర్ వైద్య బృందానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏ ఆర్ సాధు యాదవ్ మాజీ సర్పంచ్ కావలి గణేష్, పరశురాం గౌడ్ ,ధర్మారెడ్డి రాంబాబు గౌడ్, గోపాల్ రెడ్డి , చారి పలువురు స్థానిక నాయకులు కాలనీ ప్రజలు పాల్గొన్నారు.



## గ్రామ సర్పంచ్‌గా అవకాశం ఇవ్వండి

### గ్రామానికి సేవకునిగా నేనుంటా అయ్యవారి గూడ సర్పంచ్ అభ్యర్థి నక్క వెంకటేష్ యాదవ్

**యాచారం, డిసెంబర్, 7(జనం సాక్షి) :** స్థానిక ఎన్నికల్లో యువకులు ఉత్సాహం చూపిస్తున్నారు యాచారం మండల పరిధి లోని అయ్యవారి గూడ గ్రామపంచాయతీ ఎన్నికల్లో నక్క వెంకటేష్ యాదవ్ సర్పంచిగా పోటీ చేస్తున్నారు . గ్రామంలో సర్పంచ్ గా ఆదరించి గెలిపిస్తే గ్రామాన్ని అభివృద్ధి పదం లో ముందుకు నడిపిస్తానని అన్నారు. అభివృద్ధి కోసం నిజాయితీతో పని చేయడం తన ధ్యేయం అని స్పష్టం చేశారు. ప్రజల సమస్యలు పరిష్కరించడంలో 100% రాజీలేని పోరాటం చేస్తానని అన్నారు. అభివృద్ధి చేసేదే నాయకుడు, ప్రజల పక్షాన నిలబడేదే నాయకుడు. అలాంటి నాయకుని ఎన్నుకునే బాధ్యత ఓటర్లదే అని అన్నారు.

## రూలింగ్ సర్పంచ్ అభ్యర్థిగా కొడావత్

# రవీందర్ నాయక్‌ని గెలిపించండి

### ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**రాజేంద్రనగర్, డిసెంబర్7(జనంసాక్షి) :** పాలమాకుల గ్రామంలో జరుగుతున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టీ. ప్రకాష్ గౌడ్ రూలింగ్ పార్టీ తరపున సర్పంచ్ అభ్యర్థిగా నిలిచిన కొడావత్ రవీందర్ నాయక్ ని గెలిపించాలని గ్రామ ప్రజలను కోరారు. ఈ సందర్భంగా ప్రచారంలో మాట్లాడుతూ రవీందర్ నాయక్ గ్రామ సమస్యలను బాగా తెలుసుకున్న, ప్రజలందరికీ అందుబాటులో ఉండే మంచి నాయకుడని, రవీందర్ నాయక్ బ్యాట్ గుర్తుకు ఓటు వేసి గెలుపు అందించాలని ఆయనను సర్పంచ్‌గా గెలిపిస్తే ప్రస్తుత సమస్యలను పూర్తిగా పరిష్కరించి, గ్రామాన్ని అభివృద్ధి దిశగా వేగంగా ముందుకు తీసుకెళ్తామని తెలిపారు.అలాగే, ఒకే పార్టీకి చెందిన ఎమ్మెల్యే, ఒకే పార్టీకి చెందిన సర్పంచ్ ఉంటే భారీగా నిధులను గ్రామానికి తీసుకురావడం సులభమవుతుందని, పాలమాకుల గ్రామ అభివృద్ధికి ప్రత్యేకంగా నిధులు కేటాయించి, అవసరమైన అన్ని పనులను త్వరితగతిన పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. రవీందర్ నాయక్, నా నాయకత్వంలో పాలమాకులను మండలంలో ఆదర్శ గ్రామంగా మారుస్తామని విశ్వాసం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి చైర్పర్సన్ నీరటి తన్వి రాజు ముదిరాజ్ పాల్గొన్నారు.

## నర్కుడ గ్రామ అభివృద్ధికి కట్టుబడి ఉన్న

# బంతి గుర్తుకు ఓటు వేసి గెలిపించండి

### బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థి బూర్గుంట సతీష్



**రాజేంద్రనగర్, డిసెంబర్ 7 (జనంసాక్షి) :** నర్కూడ గ్రామంలో బీఆర్ఎస్ సర్పంచ్‌గా బలపరిచిన అభ్యర్థి బూర్గుంట సతీష్ ఆదివారం నిర్వహించిన ప్రచారానికి ప్రజల నుంచి మంచి స్పందన లభించింది. ఉదయం నుంచే ప్రతి వార్డులో ఇంటింటి తిరుగుతూ ఓటర్లతో మమేకమయ్యారు. గ్రామంలోని మాంసం దుకాణంలో వినూత్నంగా కస్టమర్లకు మాంసం అందిస్తూ, ఎన్నికల సంఘం కేటాయించిన తన బంతి గుర్తుకు మద్దతు ఇవ్వాలని కోరారు.ఈ సందర్భంగా ఆయన గ్రామ అభివృద్ధికి కట్టుబడి ఉన్నట్లు పేర్కొన్నారు. సిసి రోడ్లు, వీధిలైట్లు, డ్రైనేజీ వ్యవస్థలను మెరుగుపరుస్తానని, నిరుద్యోగులకు ప్రైవేట్ సంస్థల ద్వారా ఉపాధి అవకాశాలు కల్పిస్తానని తెలిపారు. అలాగే ప్రభుత్వ పాఠశాల, వైద్య సేవలు మహిళల స్వయం ఉపాధి కార్యక్రమాలను బలోపేతం చేస్తానని ఓటర్లను అభ్యర్థించారు.

## కమ్మ సేవా సమితి కప్రా ఆధ్వర్యంలో

# 2026 నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



**కాప్రా, డిసెంబర్ 7, (జనం సాక్షి ) :** కమ్మ సంఘం అభివృద్ధి కోసం కృషి చేయాలని కమ్మ నేత మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు పేర్కొన్నారు. ఆదివారం డా ఏ ఎస్ రావు నగర్ డివిజన్ టిఎస్ఐఐసి కాలనీలో లైన్స్ క్లబ్‌లో కమ్మ వారి సేవా సమితి కప్రా అధ్యక్షుడు చల్లపల్లి నాగేశ్వరావు అధ్యక్షతన,ఉత్తమ టీచర్ గా రాష్ట్రపతి అవార్డు అందుకున్న కోగంటి రామమోహనరావు, కప్రా కమ్మ సంఘం అధ్యక్షుడు పొట్లూరి రామకృష్ణ జనాభ్యుదయ, సంఘం సెక్రటరీ సోమేశ్వరరావు, మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, ముప్పాళ్ళ సాంబశివరావు, (వెట్ ఇండియా) మండవ ప్రేమచంద్, తార్నాక కమ్మ సంఘం నాయకురాలు మన్నే నాగ మల్లీశ్వరి చేతుల మీదుగా కమ్మ వారి సేవా సమితి కప్రా 2026 వ సంవత్సరం నూతన క్యాలెండర్ ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమంలో కమ్మ వారి సేవా సమితి కప్రా ఉపాధ్యక్షుడు పాటిబండ్ల నాగేశ్వరావు జనరల్ సెక్రటరీ మల్లికార్జునరావు, జాయింట్ సెక్రటరీ వెంకటరమణ , ట్రెజరర్ హరనాథ్ బాబు,కమిటీ సభ్యులు హనుమాన్, నరసింహారావు, మాలాద్రి, సుకుమార్, సుబ్బయ్య పరుచూరి పవన్, సజ్జ సత్యనారాయణ, తార్నాక కమ్మ సంఘం సభ్యులు చంద్రమౌళి దేవినేని వెంగబాబు,వాసిరెడ్డి శివ ప్రసాద్, చనుమోలు నాగభూషణం, ఎస్ఆర్ శ్రీను మరియు కమ్మ సోదరులు పాల్గొన్నారు.